డిసెంబర్ - 202

DECCAN LAND, HYDERABAD

112

# దక్కన్ ల్యాండ్

సామాజిక రాజకీయ మాసపత్రిక





- ప్రపంచ విత్తన గిన్నె తెలంగాణ
- హైదరాబాద్ ఇంటర్నేషనల్ మహిళలు
- సస్టయినబుల్ అర్బనిజం: హెరిటేజ్
- పర్యావరణం - తాత్విక దృక్పథాలు



ISSN 2581-3188

విషయసూచిక


# దక్కన్ ల్యాండ్

సామాజిక, రాజకీయ మాసపత్రిక

సంపుటి: 10 సంచిక: 4 పేజీలు: 60

డిసెంబర్ - 2021

సంపాదకులు
**మణికొండ వేదకుమార్**
9848044713
editordeccan@gmail.com

సహాయ సంపాదకులు
**కట్టా ప్రభాకర్**

సర్క్యులేషన్
**హెచ్. మోహన్‌లాల్**

వాణిజ్య ప్రకటనలు
**సయ్యద్ ఖైజర్ భాష**
9030626288

ఫొటోగ్రాఫర్
**టి.స్వామి**
8374995555

కవర్‌పేజీ
**చర్చిలు - కేథడ్రల్‌లు**

layout & composing @
CHARITHA IMPRESSIONS

printed @ DECCAN PRESS
అజామాబాద్, హైదరాబాద్-500 020.

కార్యాలయ చిరునామా

DECCAN LAND
"CHANDRAM" 3-6-712/2, St.No. 12,
Himayatnagar, Hyderabad - 500 029
TELANGANA
Mobile: 9030626288
Fax: 040-27635644
E-mail: desk.deccan@gmail.com
website : www.deccanland.com



**కృతజ్ఞతలు**

దక్కన్ ల్యాండ్ మాసపత్రికకు
సలహాలు, సూచనలు అందించిన
వివిధ రంగాల నిపుణులకు మా కృతజ్ఞతలు.




# లోపలి పేజీల్లో...



ప్రపంచ విత్తన గిన్నె
తెలంగాణ
ముఖ్యమంత్రి కేసీఆర్



సస్టయినబుల్
అర్బనిజం -
హెరిటేజ్
మేనేజ్‌మెంట్


వేంకటరాజన్న అవధాని ............ ప్రమోద అవధాని ............ 6
వ్యవసాయ విధానాలు ...... (ఎడిటోరియల్) ............ ఎం. వేదకుమార్ ............ 7
హైదరాబాద్-ఇంటర్నేషనల్ మహిళలు ............ సంగిశెట్టి శ్రీనివాస్ ............ 9
సాంకేతికత విజ్ఞానం ద్వారా జలపునరుద్ధరణ ............ దక్కన్ న్యూస్ ............ 12
పోరాటల పుంటిగడ్డ 'ధూలిపేట్' ............ పరవస్తు లోకేశ్వర్ ............ 13
గోవాలోని చర్చిలు - కేథడ్రల్‌లు ............ సువేగా ............ 15
ప్రతి బిడ్డ కోసం యూనిసెఫ్ ............ కె. హరి మధుసూధన రావు ............ 18
కాకతీయ హరిహరుని జటికాల శాసనం ............ ఈమని శివనాగిరెడ్డి ............ 19
న్యూమిస్మాటిక్ సొసైటీ ఇండియా వార్షికోత్సవం ............ ఎం. వీరేందర్ ............ 21
సస్టయినబుల్ అర్బనిజం - హెరిటేజ్ మేనేజ్ మెంట్ ............ ప్రొ॥ కేటీ రవీంద్రన్ ............ 24
ప్రపంచ విత్తన గిన్నె తెలంగాణ ............ కట్టా ప్రభాకర్ ............ 27
ఉపాధి కోల్పోతున్న వర్ణంగులు ............ సువేగా ............ 35
పర్యావరణం-శాస్త్రం - నైతిక-తాత్విక దృక్పథాలు ............ డా॥ ఆర్. సీతారామారావు ............ 38
సికింద్రాబాద్ : గత చరిత్ర - వర్తమాన వైభవం ............ దక్కన్ న్యూస్ ............ 41
తెలంగాణ శాసనాల పరిష్కరణ-ఒక పరిశీలన ............ డా॥ దామరాజు సూర్యకుమార్ ............ 43
సృజన చేస్తున్న న్యాయమూర్తులూ.. న్యాయవాదులు ...... మంగారి రాజేందర్ (జింబో) ............ 46
మూసీని మురికి కాలువనేమో అనుకున్నా ............ దక్కన్ న్యూస్ ............ 49
కొలిపాక తీర్థం భాగ్యనగరమా, శాపగ్రస్త పురమా? ............ శ్రీరామోజు హరగోపాల్ ............ 50
ఊహ ప్రతిపాదనలు లేకుండానే సిద్ధాంత ఆవిష్కరణ! ............ డా॥ లచ్చయ్య గాండ్ల ............ 52
ప్రకృతి వైపు మరలండి ............ డా॥ ఖాదర్‌వలి ............ 56
పుస్తక సమీక్ష ............ బాలచెలిమి ............ 58


'దక్కన్ ల్యాండ్'లో అచ్చవుతున్న రచనలలో వ్యక్తమవుతున్న అభిప్రాయాలన్నింటితో సంపాదకులకు ఏకీభావం ఉండాల్సిన అవసరం లేదు. 'దక్కన్ ల్యాండ్'ను పర్యావరణ, వారసత్వ సంపద, జీవవైవిధ్య అభిప్రాయ వేదికగా, రాజకీయార్థిక, సామాజిక విశ్లేషణావేదికగా తీర్చిదిద్దాలన్నదే మా సంకల్పం. అందుకు అనుగుణంగానే అన్ని రకాల అభిప్రాయాలకు, భిన్నాభిప్రాయాలకూ స్థానం కల్పించాలన్నది మా ఉద్దేశం. వివిధ రంగాల్లో నిపుణుల రచనలను అందించడం ద్వారా ఆయా అంశాలపై, పరిష్కార మార్గాలపై పాఠకుల్లో అవగాహన పెంపొందించడమే 'దక్కన్ ల్యాండ్' లక్ష్యం.

# పర్యావరణం-శాస్త్రం - నైతికత-తాత్విక దృక్పథాలు

మానవాళి చరిత్రలో పూర్వమెన్నడూ లేని విధంగా పర్యావరణ సమస్యలు, సంక్షోభాలు, సవాళ్ళు 21వ శతాబ్దానికల్లా అధికమయ్యాయి. ఇవి నానాటికీ మరింతగా పెరుగుతూ వస్తున్నాయి. పర్యావరణపరంగా మానవాళి ఎదుర్కోవలసి వచ్చిన ప్రతి సంక్షోభానికి మూల కారణం మానవులు నిర్వర్తించే కార్యకలాపాలలోనే దాగి ఉందనేది వాస్తవం.

జనాభా పెరుగుతూ ఉండటం వలన సహజ వనరులు తగ్గిపోవడం, క్షీణించడం రెండు మూడింతలు అవుతుందని అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. వ్యర్థ విషపదార్థాలు పెరిగి భవిష్యత్ తరాలను అనేక విధాలుగా బాధించే అవకాశాన్ని శాస్త్రవేత్తలు గుర్తించారు. ప్రపంచమంతటా అటవీ ప్రాంతాలు, అడవులు, వ్యవసాయభూములు, చిత్తడి నేలలు, పచ్చిక బయళ్ళ వృద్ధి చేయబడుతున్నాయి. వినియోగంలోకి వస్తున్నాయి. తద్వారా సంక్షోభం మరింత ముదురుతున్నది.

ఒకవైపు ఓజోన్ పొర విధ్వంసం, ఫలితంగా ఏర్పడే గ్రీన్‌హౌజ్ ప్రభావం గ్లోబల్ వార్మింగ్‌కు దారి తీస్తున్నది. మొత్తం మీద మానవ కార్యకలాపాలు వాతావరణాన్ని ప్రభావితం చేస్తూ అంతకంతకు ముప్పును సృష్టిస్తున్నాయి.



ఇప్పటికే అతి తీవ్రస్థాయిలో ఏర్పడిన సంక్షోభాలు భవిష్యత్తులో రెండింతలు కావటం జరుగుతుంది. వీటిని ఎదుర్కోవాలన్న, అధిగమించాలన్నా, పరిష్కరించాలన్నా కీలకమైన నిర్ణయాలను మానవాళి తీసుకోవలసి వస్తుంది. ఈ నిర్ణయాత్మక సందర్భంలో జరిగే లేదా తీసుకునే నిర్ణయాలలో ఏది సరైన నిర్ణయం? ఏది కాదనే సంశయం, సందేహం మానవాళికి వస్తుంది. ఏ నిర్ణయం మేలు చేస్తుంది? ఏది కీడు చేస్తుంది? ఏది ముప్పును నివారించగలగుతుంది? ఏది ముప్పుకు కారణమవుతుందనే చర్చ జరిగే నిర్ణయాలపై వస్తుంది. ఈ చర్చ విషయం ఎట్లా ఉన్నా అసలు సరైన నిర్ణయాలు తీసుకోవడమెలా అనే ప్రశ్న ఉత్పన్న మవుతుంది. సరైన నిర్ణయం తీసుకోవడమనేది ఎక్కడ మొదలవు తుంది? ఎక్కడ ముగుస్తుంది? తీసుకున్న నిర్ణయ ఫలితాలు ఎలా ఉంటాయి. మొదలైనవన్నీ ప్రశ్నార్థకాలుగానే ఉంటాయి.

అంటే పర్యావరణ సమస్యలు ఎదుర్కోవడానికి, పరిష్కరించ దానికి గాని నిర్ణయం - అమలు - ఫలితం అనే మూడు అంశాలు ప్రధానంగా దోహదపడతాయి. ఆ మాటకొస్తే ఇవ్వాళ ప్రపంచం ఎదుర్కొంటున్న అన్ని విధాల విపత్తులకు సమస్యలకు మూలం కూడా ఇంతకు పూర్వం తీసుకోబడిన నిర్ణయాలే. అయినప్పటికీ అవి అప్పటి తరానికి మేలు కీళ్లను సమానంగానే కలిగించాయి. అవి ఎంత లాభదాయకమైనవి అయినా వాటితో పాటు విధ్వంస పరిణామాలను ముందుకు తెచ్చాయి. కాబట్టి జరిగిన నిర్ణయాలను కాకుండా అసలు నిర్ణయక్రమాన్ని జాగ్రత్తగా పరిశీలించాలనే అవగాహన ఇటీవల కాలంలోని పర్యావరణ తాత్విక చర్చల ద్వారా వెలుగులోకి వచ్చింది.

ఈ కారణంగానే మానవాళి పాటిస్తున్న ఎథిక్స్ గురించిన చర్చ పర్యావరణ తాత్విక చర్చలో తరచుగా ప్రాముఖ్యం వహించింది. ఇప్పుడు ఎథిక్స్ అంటే ఏమిటి అనే ప్రశ్న వస్తుంది. దీని గురించి ఈ విధంగా పేర్కొన్నారు. "The word ethics is derived from the Greek word ethos, meaning "Custom". in This sense, ethics refers to the general beliefs, attitudes or standards that guide customary behavior".

స్థూలార్థంలో నైతికత అని ఎథిక్స్‌ను పేర్కొనవచ్చు. అది ఒక కట్టుబాటు. సంప్రదాయం. జీవించే పద్ధతిని సూచించేది. ప్రవర్తనకు మార్గదర్శిగా ఉండేది. ప్రవర్తనా ప్రమాణాలను నిర్దేశించేది. దీనిలో సాధారణ నమ్మకాలు, వైఖరులు తదితరమైనవన్నీ ఉంటాయి. మరొక అర్థంలో పరస్పర హితార్థం అనివార్యంగా పాటించవలసిన నియమబద్ధ జీవన ధర్మంగా కూడా భావించవచ్చు. ఈ నైతికత ఏం చేస్తుందనే విషయంగా ఆలోచించినప్పుడు మరింత స్పష్టత వస్తుంది. పర్యావరణ తాత్విక చింతనకు సంబంధించిన వివరణ ఇట్లా ఉంది. "Ethics involve a self conscious stepping back from our lives to reflect on what we should do, how we should act, and what kind of people we should be" ఈ వివరణను బట్టి చూస్తే మానవులుగా మనమేంచేయాలి, ఏ విధంగా వ్యవహరించాలి? ఎటువంటి వ్యక్తులుగా మనముండాలి అనే విషయాలను స్వీయచైతన్యంతో ఆలోచించటం ప్రతిఫలనాత్మక యోచనతో ఉండటం ముఖ్యమని తేలుతున్నది. ఇవి మానవుల నైతికత (ఎథిక్స్)లో అంతర్భాగంగా ఉంటాయని అర్థం అవుతుంది.

దీనిలో మానవులుగా మనమేం చేయాలి అనేది ఆచరణకు సంబంధించింది కాగా, మనమెట్లా జీవిస్తాం అనేది కొంత అమూర్తతకు సంబంధించింది. అసలు మనం ఏం చేయాలి? దేనిని విలువగా పరిగణించాలి అనే ఆలోచన కూడా దీన్లో ఇమిడి ఉంది. ఈ విషయమై ఎంతో విస్తృతమైన చర్చ పర్యావరణ తాత్వికాంశాల గురించి జరిగింది. జరుగుతూ ఉన్నది. పర్యావరణం అనేది శాస్త్ర సంబంధమైన విషయం, సమస్య కాబట్టి శాస్త్ర, సాంకేతికమైన పరిష్కారాలు మాత్రమే దారి